epaper.manachourasta.com

# మన చౌరాస్తా

తెలుగు దిన పత్రిక

సంపుటి : 01 | సంచిక : 33 | ఎడిటర్ : ఉప్పలంచి నరేందర్ | మంగళవారం, 30 డిసెంబర్ 2025 | పేజీలు : 4




## పల్లా నోరు జాగ్రత్త..

- కొమ్మూరిని విమర్శస్తే ఊరుకోం : కాంగ్రెం

3





# అర్జీలు పెండింగ్ ఉండొద్దు

- **అదనపు కలెక్టర్లు పింకేష్ కుమార్, బెన్ షాలోమ్**



**జనగామ, మన చౌరాస్తా :** ప్రజావాణి దరఖాస్తు లకు అధిక ప్రాధాన్యత ఇచ్చి సమస్య లను వేగవంతం గా పరిష్కరించాలని అదనపు కలెక్టర్లు పింకేష్ కుమార్, బెన్ షాలోమ్ అన్నారు. సోమవారం గ్రీవెన్స్ కార్యక్రమం సందర్భంగా వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజలు ఇచ్చిన దరఖాస్తులను అదనపు కలెక్టర్లు స్వీకరించి వారి సమస్య లను తెలుసుకున్నారు. అనంతరం అధికారులను ఉద్దేశించి మాట్లాడుతూ ప్రజల సమస్య లను పరిష్కరించడంలో అధికారులు ప్రత్యేక శ్రద్ధ పెట్టాలన్నారు. సమస్య లను పరిష్కరించే క్రమంలో దరఖాస్తు దారులకు సమాచారం అందించాలన్నారు. అనంతరం గురుకులాల, వివిధ సొసైటీల రెసిడెన్షియల్ పాఠశాలలో బ్యాక్ లాగ్, కొత్త అడ్మిషన్లకు సంబంధించిన అర్హత పరీక్ష పోస్టర్‌ను అదనపు కలెక్టర్లు ఆవిష్కరించారు. ఈనాటి గ్రీవెన్స్ కార్యక్రమానికి 31 దరఖాస్తు లు వచ్చాయని అధికారులు తెలిపారు. కార్యక్రమంలో ఆర్డీవోలు, డీఆర్డీఓ, కలెక్టరెట్ ఏవో, అన్ని శాఖలకు చెందిన అధికారులు పాల్గొన్నారు.



## చిత్సపొందుతూ హెడ్ కానిస్టేబుల్ మృతి

**కొమురవెల్లి, మన చౌరాస్తా :** సిద్దిపేట జిల్లా చేర్యాల పోలీస్ స్టేషన్‌లో హెడ్ కానిస్టేబుల్‌గా విధులు నిర్వహిస్తున్న నరేందర్ స్టేషన్ విధులకు హాజరయ్యేందుకు ద్విచక్ర వాహనంపై వస్తున్న క్రమంలో చేర్యాల పట్టణ శివారులోని గుర్జకుంట బ్రిడ్జి వద్ద కుక్క అడ్డురావడంతో వాహనం నుంచి కింద పడి తీవ్రంగా గాయపడ్డారు. వెంటనే యశోద ఆసుపత్రికి తరలించి చికిత్స అందించినప్పటికీ, సోమవారం మధ్యాహ్నం తుది శ్వాస విడిచారు. ఆయన ఇంత క్రితం కొమురవెల్లి పోలీస్ స్టేషన్‌లో కూడా పని చేశారు. ఆయన ఆకస్మిక మరణం కుటుంబ సభ్యులు, పోలీస్ శాఖ, స్థానిక ప్రజలను శోకసంద్రంలో ముంచింది.

## ఆదర్శ గ్రామాలకు కృషి చేయాలి

**అక్కన్నపేట, మన చౌరాస్తా :** ప్రజలు నమ్మి అప్పగించిన బాధ్యతను గౌరవిస్తూ గ్రామాల సమగ్ర అభివృద్ధికి నూతన ప్రజాప్రతినిధులు అంకితభావంతో పనిచేయాలని ప్రముఖ దంత వైద్యులు, శ్రీనివాస్ సూపర్ స్పెషాలిటీ డెంటల్ హాస్పిటల్ అధినేత డాక్టర్ శ్రీనివాస్ నాయక్ పిలుపునిచ్చారు. సోమవారం హుస్నాబాద్ నియోజకవర్గంలోని అక్కన్నపేట మండల పరిధిలోని పలు తండాలకు నూతనంగా ఎన్నికైన సర్పంచులు, ఉపసర్పంచులు మరియు వార్డు సభ్యులకు ఆయన ఘనంగా సన్మానం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన అభినందన సభలో డాక్టర్ శ్రీనివాస్ నాయక్ మాట్లాడుతూ, గ్రామాల అభివృద్ధిలో స్థానిక ప్రజాప్రతినిధుల పాత్ర అత్యంత కీలకమని అన్నారు. ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ, వారి సమస్యలను తెలుసుకొని పరిష్కారానికి కృషి చేయాలని సూచించారు. ప్రజల విశ్వాసమే తమ బలం అని, ఆ నమ్మకాన్ని నిలబెట్టుకునేలా పాలన సాగించాలని తెలిపారు. ప్రత్యేకంగా గ్రామాల్లో విద్యా, వైద్య సదుపాయాలను బలోపేతం చేయాలని, పారిశుద్ధ్యం, తాగునీరు, రహదారులు వంటి మౌలిక వసతుల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించాలని ఆయన సూచించారు. ప్రభుత్వ అధికారులతో సమన్వయం చేసుకుంటూ మండల, జిల్లా స్థాయిలో తమ గ్రామాలు ఉత్తమ అవార్డులు పొందేలా అభివృద్ధి దిశగా ముందుకు తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో కేశనాయక్ తండా సర్పంచ్ దేవన్ నాయక్, మైసమ్మ వాగు తండా సర్పంచ్ కృష్ణా నాయక్, చౌటకుంట తండా సర్పంచ్ భూక్య జాన్ నాయక్, కొండాపూర్ సర్పంచ్ సుమన్ నాయక్, హనుమ తండా సర్పంచ్ బాధావత్ శ్రీనివాస్‌తో పాటు పలువురు నూతన ప్రజాప్రతినిధులు, స్థానిక నాయకులు పాల్గొన్నారు. కార్యక్రమం ఆత్మీయ వాతావరణంలో విజయవంతంగా ముగిసింది.





## నట్టల నివారణ మందుల పంపిణీ

**జనగామ, మన చౌరాస్తా :** జనగామ మండలం శామీర్ పేట్ గ్రామంలో ప్రజా ప్రభుత్వం ఆధ్వర్యంలో గొర్రెలకు, మేకలకు ఉచిత నట్టల నివారణ మందుల పంపిణీ కార్యక్రమాన్ని సర్పంచ్ గనిపాక వనిత మహేందర్ సోమవారం ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి జనగామ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బనక శివరాజ్ యాదవ్ గారు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా చైర్మన్ శివరాజ్ యాదవ్ మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వం లో పశుసంవర్ధక శాఖ, వ్యవసాయ రంగాలలో అభివృద్ధి చెందిందని తెలిపారు. కార్యక్రమంలో మండల పశు వైద్యాధికారి డాక్టర్ శ్రీకాంత్, ఉప సర్పంచ్ నరేందర్, పసరమాడ్ల పశు సంపద అధికారి హాఫిజ్, రైతులు గద్ద నర్సయ్య, మందా శ్రీనివాస్, నాయకులు బాల్నే సుధాకర్, పత్తి నరేందర్, జినుకల రాజు పాల్గొన్నారు.



## విద్యార్థులు పట్టుదలతో చదవాలి

**కొమురవెల్లి, మన చౌరాస్తా :** విద్యార్థులు పట్టుదలతో చదవాలని, అప్పుడే దానికి తగిన ఫలితం వస్తుందని కొమురవెల్లి మండల విద్యాధికారి కోనేటి రవి పేర్కొన్నారు. సోమవారం ఆయన కొమురవెల్లి మండలం తపాస్ పల్లిలోని ప్రాథమికోన్నత పాఠశాలను సందర్శించారు. పాఠశాలలోని వసతులను పరిశీలించారు. నేరుగా విద్యార్థులను ప్రశ్నలు అడిగి, అభ్యసన సామర్థ్యాలను పరిశీలించారు. విద్యార్థుల ప్రదర్శన పట్ల సంతృప్తి వ్యక్తం చేశారు. మరింత మెరుగుపడాలని ఆకాంక్షించారు. అనంతరం మాట్లాడుతూ.. విద్యార్థులు రోజూ ఇంటి దగ్గర కనీసం రెండు గంటలపాటు చదవాలని సూచించారు. ఏవైనా సందేహాలు వస్తే ఉపాధ్యాయులను అడిగి నివృత్తి చేసుకోవాలన్నారు. వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలని, క్రమశిక్షణ పాటించాలని సూచించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు లక్ష్మయ్య, మహేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి సమస్యను పరిష్కరిస్తాం..



**కొమురవెల్లి, మన చౌరాస్తా :** సిద్దిపేట జిల్లా కొమురవెల్లి మండలం రసులాబాద్ గ్రామ సర్పంచ్ పచ్చిమడ్ల అనూష స్వామి గౌడ్ ఆధ్వర్యంలో సోమవారం రోజు గ్రామంలో ఉన్న ఎండి జానీమియా కొద్ది రోజుల క్రితం చనిపోవడంతో వారికి వస్తున్న పింఛన్ను వాళ్ళ భార్య అయిన గోరేబి కి ఇవ్వాలని సెక్రెటరీకి సర్పంచ్ చెప్పడం జరిగింది. సమస్యలపై ఇంటింటికి వెళ్లి ప్రతి గల్లీని పరిశీలించి సమస్యలను తెలుసుకొని పరిష్కరించే విధంగా పనిచేస్తామని తెలియజేయడం జరిగింది. గ్రామంలోని డ్రైనేజీ మాన్యువల్సు పగిలిపోయి ఉన్న వాటిని తీసివేసి కొత్త వాటిని పెట్టాలని , వీధి దీపాలు చెక్ చేసి లేని దగ్గర వీధి దీపాలు వెంటనే ఏర్పాటు చేస్తామని చెప్పడం జరిగింది. నర్సరీ క్రీడా ప్రాంగణం చుట్టూ ఉన్న చెత్తాచెదారాన్ని తీసేయాలని నిర్ణయించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి బాలు ఉపసర్పంచ్ సుదర్శన్ మాజీ సర్పంచ్ స్వామి గౌడ్ వార్డు సభ్యులు మల్లేశం బౌధూర్ మంజుల లక్ష్మి, గ్రామ ప్రజలు శ్రీనివాస్ మహిపాల్ గ్రామ సిబ్బంది గ్రామ ప్రజలు యువకులు పాల్గొన్నారు.




# పల్లా నోరు అదుపులో పెట్టుకో..

- పద్ధతి తప్పి మాట్లాడితే ప్రజలే బుద్ధి చెబుతారు
- జనగామ కాంగ్రెస్ నేతలు

**జనగామ, మన చౌరాస్తా :** జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి నోరు అదుపులో పెట్టుకుని మాట్లాడాలని, పద్ధతి తప్పి మాట్లాడితే రాబోయే రోజుల్లో ప్రజలే బుద్ధి చెబుతారని జనగామ నియోజకవర్గ కాంగ్రెస్ నేతలు హెచ్చరించారు. ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి జనగామ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్, మాజీ ఎమ్మెల్యే కొమ్మూరి ప్రతాప్ రెడ్డిపై చేసిన అనుచిత వ్యాఖ్యలను కాంగ్రెస్ నాయకులు ఖండించారు. సోమవారం జనగామ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చెంచారపు బుచ్చిరెడ్డి అధ్యక్షతన టీపీసీసీ సభ్యులు డాక్టర్ లక్ష్మీనారాయణ, జనగామ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బనుక శివరాజ్ యాదవ్, కొమరవెల్లి దేవస్థాన ఉత్సవ కమిటీ చైర్మన్ గంగం నరసింహారెడ్డి, ఇతర మండలాల అధ్యక్షులు మీడియాతో మాట్లాడారు. గత ప్రభుత్వంలో అనేక అక్రమాలు, అవినీతి చేసిన ఘనత పల్లా రాజేశ్వర్ రెడ్డికే దక్కుతుందని అన్నారు. గత ప్రభుత్వంలో అధికారంలో ఉన్న సమయంలో ఎమ్మెల్సీగా ఉన్న పల్లా జనగామ నియోజకవర్గానికి ఏమి చేశాడో తెలియజేయాలని అన్నారు. ప్రజా క్షేత్రంలో ఈసారి డబ్బులు పంపిణీ చేయకుండా నిజాయితీగా పోటీలోకి దిగు అప్పుడు ఒకవేళ నువ్వు గెలిస్తే మా నాయకులు రాజకీయ సన్యాసం తీసుకుంటారని తెలిపారు. మొన్న జరిగిన స్థానిక సంస్థల ఎన్నికల్లో నియోజకవర్గంలో అధికార పార్టీకి ఎక్కువ సర్పంచులు గెలవగా, నిజాన్ని అబద్ధం గా చూపుతూ మేమే ఎక్కువ గెలిచామని బీఆర్ఎస్ సంకలు గుద్దుకుంటుందని విమర్శించారు. కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు మెరుగు బాలరాజు గౌడ్, జనగామ, తరిగొప్పుల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు లింగాల నర్సిరెడ్డి, వాగలబోయిన యాదగిరి ,మహిళా కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలు బడికే ఇందిరా, సర్పంచులు చిర్ర సత్యనారాయణరెడ్డి , వల్లాల మల్లేశం, జేన్నపల్లి జనార్ధన్ రెడ్డి, కొమురయ్య, శ్రీధర్ గౌడ్, రాజు నాయక్, AMC డైరెక్టర్లు నామాల శ్రీనివాస్, బొట్ల నర్సింగరావు, మహిళా కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వంగాల కళ్యాణి, జిల్లా కాంగ్రెస్ నాయకులు చెంచారపు కరుణాకర్ రెడ్డి, మేడ శ్రీనివాస్, దిశ సభ్యులు బక్క శ్రీనివాస్, భూపాల్ రెడ్డి, వంగాల మల్లారెడ్డి, సుంకరి శ్రీనివాస్ రెడ్డి, మహేందర్ రెడ్డి, జమల్ షరీఫ్, ఇస్మాయిల్, రాజి రెడ్డి, కృష్ణ రెడ్డి, సుధాకర్, పత్తి నరేందర్, తాండ్ర ప్రవీణ్, అంబేద్కర్,రమేష్, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ప్రకాశ్ యాదవ్, పట్టణ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు శ్రీలత, నాయకులు విజయ్, ప్రవీణ్, రఘు, రాజు, మున్నీ బేగం, లక్ష్మీ, వివిధ మండలాల, గ్రామాల ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

# లండన్ రాజ్యసభ సభ్యుడికి సన్మానం

**భీమదేవరపల్లి, మన చౌరాస్తా :** మాజీ శాసనసభ్యుడు వొడితల సతీష్ కుమార్ బంధువు, శనిగరం గ్రామానికి చెందిన నాగరాజు ఉదయ్ కుమార్ లండన్‌లో రాజ్యసభ సభ్యుడిగా ఎంపికై తెలంగాణకు గర్వకారణంగా నిలిచిన సందర్భంగా హనుమకొండలో ఘన సన్మాన సభ నిర్వహించారు. హనుమకొండ వరంగల్ క్లబ్ వేదికగా జరిగిన ఈ కార్యక్రమం ఆత్మీయ వాతావరణంలో సాగింది. ఈ సన్మాన సభకు హుస్నాబాద్ మాజీ శాసనసభ్యుడు వొడితల సతీష్ కుమార్ ముఖ్య అతిథిగా హాజరై రాజ్యసభ సభ్యుడు ఉదయ్ కుమార్ ను శాలువాతో సత్కరించి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, గ్రామీణ నేపథ్యం నుంచి వచ్చి అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు పొందడం గర్వించదగిన విషయమని పేర్కొన్నారు. ఉదయ్ కజమర్ సాధించిన ఈ విజయంతో శనిగరం గ్రామంతో పాటు హనుమకొండ జిల్లా ప్రతిష్ఠ మరింత పెరిగిందని వొడితల సతీష్ కుమార్ అన్నారు. యువత లక్ష్యంతో కృషి చేస్తే ప్రపంచ వేదికలపై అవకాశాలు సాధ్యమవుతాయనే దానికి ఉదయ్ కుమార్ జీవన ప్రయాణం స్ఫూర్తిదాయక ఉదాహరణగా నిలుస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు ప్రజాప్రతినిధులు, రాజకీయ నాయకులు, మిత్రులు, అభిమానులు పాల్గొని ఉదయ్ కుమార్ శుభాకాంక్షలు తెలియజేశారు. సభ ముగింపులో పాల్గొన్నవారు ఈ ఘనత మరెందరికో స్ఫూర్తినివ్వాలని ఆకాంక్షించారు.





# హెచ్‌ఎం వెంకయ్యకు ఘన సన్మానం

**కొమురవెల్లి, మన చౌరాస్తా :** మండల కేంద్రంలోని పోసానిపల్లి ప్రధానోపాధ్యాయులు MPUPS పాఠశాలలో ఉద్యోగ విరమణ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా మండల విశ్రాంత విద్యాధికారి జి. రాములు మాట్లాడుతూ తను పనిచేసిన పాఠశాలలో విద్యార్థినీ విద్యార్థులకు మంచి చదువును అందించారని, పిల్లలకు భవిష్యత్తులో మంచి మార్గం వెంట ఉండాలని భవిష్యత్తులో ఉన్నతమైన స్థానంలో ఉండాలని ఆయన అన్నారు .ఈ కార్యక్రమంలో విశ్రాంత ఉపాధ్యాయులు రాజేశం, శ్రీనివాసరావు కెవియన్ రెడ్డి, పొల్ల వెంకటేశం,సత్యనారాయణ, విమలాకర్, కొండయ్య ,బుట్టి.భీపాల్ కొమురవెల్లి మండల విద్యాధికారి కే రవి , కాంప్లెక్స్ హెచ్‌ఎం బి రమేష్ , ముస్త్యాల ప్రధానోపాధ్యాయురాలు ప్రేమలత, వివిధ ఉపాధ్యాయ సంఘాల నాయకులు, సభా ధ్యక్షుడు రామ్ కిషన్ పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.



# మృతి చెందిన వార్డ్ మెంబర్‌కు శ్రద్ధాంజలి

**కొమురవెల్లి మన చౌరస్తా :** సిద్దిపేట జిల్లా కొమురవెల్లి మండలం అయినాపూర్ గ్రామంలో ఇటీవల మృతి చెందిన 11వ వార్డ్ మెంబర్ దండు భానుచందర్ కు సోమవారం రోజు నివాళులు అర్పించి మౌనం పాటించి అతని చిత్రపటానికి పూల మాల వేసి శ్రద్ధాంజలి ఘటించారు. ఈ కార్యక్రమంలో అయినాపూర్ గ్రామ సర్పంచ్ ఏర్పుల కళ్యాణి కృష్ణ, ఉప సర్పంచ్ మల్లం శ్రీనివాస్, గ్రామ కార్యదర్శి మడికొండ బాల్ నర్సయ్య, పాలకమండలి సభ్యులు వేముల అంజయ్య, గనబోయిన మౌనిక, మల్లం మానస, పిన్నింటి రేఖ, దొమ్మాట అజిత్ రెడ్డి, మొగుళ్ళ ప్రశాంత్, లంబ సంధ్య రాణి, దండు రవీందర్, కొమ్ము కవిత, తదితరులు పాల్గొన్నారు.

# దళితుల భూమి ఆక్రమించారని ఫిర్యాదు



**జనగామ, మన చౌరాస్తా :** దళితుల భూమి ఆక్రమించి బెదిరింపులకు గురి చేస్తున్నారని జనగామ మండలం చౌడారానికి చెందిన పలువురు సోమవారం అడిషనల్ కలెక్టర్ పింకేష్ కుమార్ కు ఫిర్యాదు చేశారు. వివరాలు ఇలా ఉన్నాయి.. జనగామ మండలంలోని చౌడారం గ్రామంలో ఉన్న సర్వే నెంబర్ 10 లో గల ప్రభుత్వ భూమిని గత 30 సంవత్సరాల క్రితం భూమిలేని నిరుపేదలకు ప్రభుత్వం అందజేసింది. ఆ యొక్క భూమిని ఆ పేద రైతులు దున్నుకుంటున్న క్రమంలో పక్క గ్రామమైన చిటకోడూర్ గ్రామానికి చెందిన కీ.శే. కొత్త కేశవరెడ్డి వారిని బెదిరించి దున్నుకొని సొమ్ము చేసుకున్నారు. రాను రాను రోజులు గడిచినవి మొన్నటికి మొన్న పది సంవత్సరాల క్రితం ఆయన మనవడు అయిన చిటకోడూర్ మాజీ సర్పంచ్ కొత్త దీపక్ రెడ్డి ఆ యొక్క భూమిని చదును చేసుకుంటూ ఉంటున్న క్రమంలో మా యొక్క చౌడారం గ్రామానికి చెందిన పేద రైతులు అయ్యా మా భూమి మీ తాత మా వద్ద గుంజుకున్నారని మా భూమిని మీకు తోచినంత ఇచ్చి సహాయం చేయవలసిందిగా కాళ్ల వేలపడి కోరామని తెలిపారు. అయితే ఇంటికి రండి మాట్లాడదామని రప్పించి వారిపై కుక్కలను వదిలిపెట్టి భయభ్రాంతులకు గురి చేసినట్టు తెలిపారు. సంబంధిత అధికారులు, వివిధ పార్టీల రాజకీయ నాయకులు స్పందించి తమ సమస్య పరిష్కరించాలని కోరారు.



## కేసీఆర్‌ను కలిసిన సేవెల్లి

తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు కొమురవెల్లి దేవస్థానం మాజీ చైర్మన్ సేవెల్లి సంపత్ మర్యాద పూర్వకంగా కలిశారు. సోమవారం నివాసం నంది నగర్‌లో కలిసి ఆశీస్సులు తీసుకున్నారు.

- జనగామ, మన చౌరాస్తా



# అవార్డులు బాధ్యతలను పెంచుతాయి

- **లయన్ డాక్టర్ చంద్రశేఖర్ ఆర్య**
- **సీనియర్ లయన్స్ నారాయణ రెడ్డి, కన్నాకు జీవన సాఫల్య పురస్కారం**

**హన్మకొండ, మన చౌరాస్తా :** అవార్డులు చేసిన సేవలకు గుర్తింపు తో పాటు భవిష్యత్ లో బాధ్యతలను పెంచుతాయని లయన్స్ ఇంటర్నేషనల్ 320ఎఫ్ జిల్లా గవర్నర్ లయన్ డా చంద్రశేఖర్ ఆర్య అన్నారు. ఆదివారం రాత్రి హన్మకొండ లయన్స్ భవన్ లో జరిగిన 2024-25 సంవత్సరపు అవార్డుల ప్రదానోత్సవంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. 2024-25 సంవత్సరపు జిల్లా గవర్నర్ లయన్ కుందూరు వెంకటరెడ్డి అధ్యక్షతన జరిగిన సమావేశంలో డా ఆర్య మాట్లాడుతూ లయన్స్ సంస్థ లో మనం చేసే సేవలకు వెల కట్టలేని సంతృప్తి లభిస్తుందని, అవార్డులు మనకు ప్రోత్సాహకాలు మాత్రమేనని అన్నారు. గత సంవత్సరం చేసిన సేవలకు గుర్తింపు గా అవార్డులు పొందిన లయన్ నాయకులను గవర్నర్ అభినందించారు. సభాధ్యక్షుడు తక్షణ పూర్వ జిల్లా గవర్నర్ మల్టిపుల్ కౌన్సిల్ కార్యదర్శి లయన్ కుందూరు వెంకట రెడ్డి మాట్లాడుతూ గత సంవత్సరం తనకు సహకరించి పని చేసి జిల్లా పురోభివృద్ధికి తోడ్పడిన లయన్ నాయకులను గుర్తిస్తూ మాట్లాడారు. అర్హులైన నాయకులకు, క్లబ్ లకు అవార్డులు ఇచ్చి ప్రోత్సహించారు. జిల్లా లో బెస్ట్ క్లబ్ బ్యానర్ అవార్డులు లయన్స్ క్లబ్ హన్మకొండ, లయన్స్ క్లబ్ తొర్రూరు టీచర్స్ కు లభించగా ఇంటర్నేషనల్ ప్రెసిడెంట్ మెడల్ అవార్డులు జిల్లా క్యాబినెట్ కార్యదర్శి లయన్ సయ్యద్ హబీబ్, మిషన్ 1.5 జిల్లా చీఫ్ కోఆర్డినేటర్ లయన్ కన్న పరశురాములు కు, ఇంటర్నేషనల్ లీడర్షిప్ అవార్డులు రీజియన్ చైర్మన్ జెన్నపురెడ్డి రాజిరెడ్డి, జి.ఎం.టి. కోఆర్డినేటర్ లయన్ పెద్ది వెంకట నారాయణ లకు లభించాయి. జిల్లాలో వివిధ విభాగాలలో పనిచేసిన పలువురు నాయకులకు వ్యక్తిగత అవార్డులు లభించాయి. అవార్డు గ్రహీతలను ఆహ్వానిస్తూ అప్పటి జిల్లా క్యాబినెట్ కార్యదర్శి లయన్ సయ్యద్ హబీబ్ పరిచయం చేయగా అతిథులచే అవార్డులు ప్రదానం చేశారు.

1963 లో సంస్థలో చేరిన నాటి వరకు కొనసాగుతున్న వరంగల్ క్లబ్ చార్టర్ సభ్యుడు జిల్లాలోనే సీనియర్ లయన్ ప్రొద్దుటూరి నారాయణ రెడ్డి ని మరియు 1985 లో సంస్థలో చేరిన నాటి నుండి అంచలంచెలుగా పురోగమిస్తు 2022-23 లో జిల్లా గవర్నర్ గా పని చేసి ఉత్తమ ఫలితాలు సాధించి జిల్లాకు చక్కని మార్గదర్శనం చేసి అంతర్జాతీయ అధ్యక్షుని ప్రశంసలందుకున్న లయన్స్ క్లబ్ జనగామ ఆబాద్ చార్టర్ అధ్యక్షుడు లయన్ కన్న పరశురాములు ను " జీవన సాఫల్య పురస్కారం" అవార్డుల తో ఘనంగా సన్మానించారు. నారాయణ రెడ్డి రాలేకపోయినందున జ్ఞాపికను బంధువుల ద్వారా పంపారు. జిల్లాలో చురుకైన నాయకునిగా పని చేస్తూ ప్రతి సంవత్సరం జిల్లా గవర్నర్ లకు సహకరిస్తున్న పూర్వ జిల్లా గవర్నర్ లయన్ కన్న పరశురాములు ప్రతిభా పాటవాలను అభినందిస్తు సభికులంతా లేచి నిలువబడి కరతాళధ్వనులమధ్య లయన్ వేణుమాధవరావు అభినందన పత్రం చదవగా వేదిక పై ఆసీనులైన పెద్దలంతా అభినందిస్తూ సన్మానించారు. తనకు జరిగిన సన్మానానికి ముగ్ధుడైన కన్న పరశురాములు ముకుళిత హస్తాలతో నమస్కరిస్తూ శిరస్సు వంచి నమస్కరిస్తూ కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో ఫస్ట్ వైస్ జిల్లా గవర్నర్ నరహరి సుధాకర్ రెడ్డి, సెకండ్ వైస్ జిల్లా గవర్నర్ పుట్ట హరికిషన్ రెడ్డి, పూర్వ జిల్లా గవర్నర్లు డా. కే. సుధాకర్ రెడ్డి, డా. కె. రాజేందర్ రెడ్డి, టి. లక్ష్మీ నరసింహా రావు, కొత్తపల్లి జాన్ బన్నీతో పాటు గాట్ లీడర్స్, రీజియన్ చైర్మన్ లు, జోన్ చైర్మన్ లు, క్యాబినెట్ సభ్యులు అవార్డు గ్రహీతలకు శుభాకాంక్షలు తెలిపారు. అదనపు జిల్లా క్యాబినెట్ కార్యదర్శి లయన్ కె. రాంగోపాల్ రెడ్డి వందన సమర్పణతో వేడుక ఆహ్లాదభరితంగా ముగిసింది.



# పీఆర్సీని అమలు చేయాలి

- **జాప్యం జరిగితే ఉద్యమ కార్యచరణ ప్రకటిస్తాం**
- **అన్ని రకాల పెండింగ్ బిల్లులను తక్షణమే మంజూరు చేయాలి**
- **టీఎస్‌యూటీఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు చావ రవి**

**జనగామ, మన చౌరాస్తా :** తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ (TS UTF) రాష్ట కమిటీ విస్తృత సమావేశాల్లో భాగంగా రెండవ రోజు నిర్వహిస్తున్న ప్రతినిధుల సభ రాష్ట్ర అధ్యక్షులు చావ రవి అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో చావ రవి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలోని ఉపాధ్యాయ ఉద్యోగులకు పి ఆర్సి (పే రివిజన్ కమిటీ) ని జులై 1, 2023 నుండి వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు.లేని పక్షంలో పిఆర్సి సాధన కొరకు ఉద్యమ కార్యాచరణ ప్రకటిస్తామని హెచ్చరించారు. ప్రభుత్వం తన మేనిఫెస్టోలో పెట్టిన విధంగా ఉద్యోగుల పెండింగ్లో ఉన్న బిల్లులను క్లియర్ చేయాలని, పెండింగ్ లో ఉన్న డి ఎ ప్రకటించాలని డిమాండ్ చేశారు. అనంతరం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఏ వెంకట్ మాట్లాడుతూ పాఠశాల విద్యాశాఖలో కొనసాగుతున్న ట్రైనింగ్ లు (ఉన్నతి, ఎఫ్.ఎల్.ఎస్., లక్ష్య, ఎఫ్.ఆర్.ఎస్.) ఇతర కార్యక్రమాల పేరుతో విద్యాబోధనలకు ఆటంకంగా ఉన్న విధానాలపై సమీక్షించాలని డిమాండ్ చేశారు. ఉపాధ్యాయులకు శిక్షణల పేరిట పాఠశాలలో ఎన్జీవోల జోక్యం సరైంది కాదని అన్నారు .కేజీబీవీ, మోడల్ స్కూల్ మరియు గురుకులాల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు.

అనంతరం రెండు రోజులపాటు రాష్ట్ర విస్తృత కమిటీ సమావేశాలను జనగామ పట్టణంలో ఘనంగా నిర్వహించిన టీఎస్ యుటిఎఫ్ జనగామ జిల్లా కమిటీకి రాష్ట్ర కమిటీ పక్షాన అభినందనలు తెలియజేశారు. నేటి ఈ సమావేశంలో కేంద్ర ప్రభుత్వ పరిధిలో, రాష్ట్ర ప్రభుత్వ పరిధిలో పరిష్కరించాల్సిన విద్యారంగా, ఉపాధ్యాయుల సమస్యలపై 25 తీర్మానాలను ప్రవేశ పెట్టడం జరిగింది. కార్యక్రమంలో టిఎస్ యుటిఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు కె.జంగయ్య, చావ దుర్గా భవాని, కోశాధికారి టి లక్ష్మారెడ్డి, రాష్ట్ర కార్యదర్శులు కె. సోమశేఖర్, ఎం రాజశేఖర్ రెడ్డి, డి. సత్యానంద్, జి. నాగమణి, కె. రంజిత్ కుమార్, ఎస్. మల్లారెడ్డి, జి. శ్రీధర్, ఆడిట్ కమిటీ కన్వీనర్ జె. యాకయ్య, జనగామ జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు పి.చంద్ర శేఖర్ రావు, మడూరు వెంకటేష్, జిల్లా నాయకులు ఆకుల శ్రీనివాస రావు, కృష్ణ, మంగు జయప్రకాష్, హేమలత, శ్రీనివాస్, కృష్ణమూర్తి, కందుల శ్రీనివాస్, యాదవ రెడ్డి, కనకయ్య, సుధీర్ రెడ్డి, చైతన్య, వివిధ జిల్లాల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు పాల్గొన్నారు.







# చిన్నారిని ఆశీర్వదించిన బాలలక్ష్మి



**జనగామ, మన చౌరాస్తా :** ఉపాధ్యాయిని, కవయిత్రి, నటి కొట్టె శ్రీలత, శ్రీనివాస్ దంపతుల కూతురు యసీకశ్రీ మొదటి జన్మదిన వేడుకలు సోమవారం జనగామ వై ఎస్ ఎస్ ఆర్ భవన్ లో ఘనంగా జరిగాయి. ఈ పుట్టినరోజు వేడుకల్లో పలువురు ప్రముఖులు పాల్గొని శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిసి కమిషన్ మెంబర్ రంగు బాల లక్ష్మి, శ్రీనివాస్ తో పాటు చరిత్ర పరిశోధకులు రెడ్డి రత్నాకర్ రెడ్డి, కవులు కళాకారుల ఐక్య వేదిక జి.వై.గిరి పౌండేషన్ జి.కృష్ణ, అభినందన సోషల్ కల్చరల్ సొసైటీ అయిలా సోమనర్సింహచారి, కవి హృదయం సాహిత్య వేదిక పెట్లోజు సోమేశ్వరాచారి, తెలంగాణ గౌడ రచయితల సంఘం గడ్డం మనోజ్ కుమార్, గొలుసుల నర్సయ్య, కవయిత్రి డా.మాదంశెట్టి వరూధిని, డిఒపి శ్రీకాంత్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

Printed and Published by **UPPALANCHI POORNIMA** on behalf of UPPALANCHI POORNIMA, Printed at Hamara Warangal Printers and Graphics H.no.25-8-182, Balaji Nagar, Kazipet, Warangal, 506003., Published at H.No.4-8-65, Dharmakancha, Jangaon, Jangaon District. Telangana, 506167, Editor : **UPPALANCHI NARENDER**. Ph : **8555800812**, RNI : **TGTEL/25/A4350**